ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 52 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 4 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



# 18 ఏళ్ల నిరీక్షణకు తెర

## ఐపీఎల్‌లో ఆర్సీబీకి తొలి టైటిల్

అహ్మదాబాద్,జూన్3 (ప్రభాత  (ప్రభాత ఉదయం): ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ తొలి టైటిల్ సాధించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ (61లిబీ 30 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సులు) పోరాడినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. పంజాబ్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ (39బీ 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26), ప్రియాంశ్ ఆర్య (24), నేహల్ వధేరా (15) పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 2, కృనాల్ పాండ్య 2, హేజిల్‌వుడ్, రొమారియో షెఫర్డ్, యశ్ దయాళ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# రైతులను దగా చేసిన ధరణి



## రైతులకు రక్షణగా భూభారతి చట్టం

## అత్యంత పారదర్శకంగా భూభారతి

## కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి

ఖమ్మం,జూన్3(ప్రభాత ఉదయం): రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



# ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయండి

2


ప్రధానికి 16 పార్టీలు లేఖ
జూన్‌లోనే ప్రత్యేక సమావేశం
నిర్వహించాలంటున్న తృణమూల్ కాంగ్రెస్

# వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ సమీక్ష

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్.. వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు



హైదరాబాద్,జూన 3(ప్రభాత ఉదయం): అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమిక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ ..మిగతా 2లో



# 85 శాతం ఉద్యోగాలు స్థానికులకే

## లద్దాఖ్ రిజర్వేషన్లు, భాష, స్థానికతపై కేంద్రం కీలక నిర్ణయం

## లద్దాఖ్ రిజర్వేషన్ (సవరణ) రెగ్యులరేషన్ 2025 విడుదల చేసిన కేంద్ర హోం శాఖ

న్యూఢిల్లీ, జూన్ 3 (ప్రభాత ఉదయం) కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌లో నివసిస్తున్న ప్రజల భాష, సంస్కృతి, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానికత, రిజర్వేషన్ల అంశంపై కొత్త నిబంధనలతో అధికారిక ప్రకటన చేసింది. ఈ మేరకు ..మిగతా 2లో

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

## ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్.. రాహుల్ గాంధీ విమర్శలు

భోపాల్,జూన 3(ప్రభాత ఉదయం): ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా ..మిగతా 2లో






## ఆధార్ కార్డు లాగే భూములకు

# త్వరలో భూధార్

భూధార్ నంబర్ కొట్టగానే
అన్నివివరాలు వెల్లడి
సర్వేయర్లను నియమించి
భూముల సర్వే
గత పదేళ్లపాటురైతులు నాని
ఇబ్బందులుపడ్డారు
ఎర్రుపాలెం రెవెన్యూ
సదస్సులో మంత్రి తుమ్మల

ఖమ్మం,జూన్3(ప్రభాత ఉదయం): మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం  తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు ..మిగతా 2లో

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు



## దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం

## తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 3(ప్రభాత ఉదయం): గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది ..మిగతా 2లో

# ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్

మొదటి పేజీ తరువాయి...

వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నిమమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు అభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు.




## గుంతను పూడ్చి ఉదారతను
# చాటుకున్న వ్యాపారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 3(ప్రభాత ఉదయం)ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గద్వాల పట్టణం భీంనగర్ రోడ్డులోగల యూనియన్ బ్యాంక్ ముందు ఉన్న ప్రధాన రహదారిపై గుంతలమయంగా మారింది. కురుస్తున్న వర్షాలకు వేగంతో వెళుతున్న వాహనదారులకు వర్షపు నీటిలో గుంతలు కనపడకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలున్నాయి. ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ళ స్థానికంగా ఉన్న అహ్మద్ టిఫిన్ సెంటర్, భాస్కర కిరాణం నిర్వాహకులు కంకర, సిమెంట్, డస్ట్ మిక్స్ చేసి గుంతను పూడ్చివేశారు. తాత్కాలికంగా గుంతలను పూడ్చారని, గుంతలు పూడ్చేందుకు అధికారులు తక్షణమే స్పందిస్తే వాహనచోదకులకు ఎలాంటి అసౌకర్యం కలుగదంటూ పలువురు అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ ఎస్ ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా బార్ కేడ్ లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రంలో అనేక చోట్ల వర్షానికి రహదారి గుంతలమయం అయిన అధికారులు చూస్తూ ముందుకెళ్తున్నారే కాని రోడ్ల మరమ్మతులకు ముందుకు రావడం లేదని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడ గుంతలను మరమ్మతులు చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# 85 శాతం ఉద్యోగాలు స్థానికులకే

మొదటి పేజీ తరువాయి...

లద్ధాఖ్ రిజర్వేషన్ (సవరణ) రెగ్యులరేషన్ 2025 విడుదల చేసింది కేంద్ర హెూం శాఖ. 85 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించింది. 15 ఏళ్లకు మించి ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు, కనీసం 7 ఏళ్లపాటు అక్కడ చదువుకొని 10 లేదా 12వ తరగతి పరీక్షలకు హాజరైనవారిని స్థానికులుగా గుర్తించాలని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, అఖిల భారత సర్వీస్ ఆఫీసర్లు, కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల అధికారులు, కేంద్ర ఆధీనంలో నడిచే విద్యాసంస్థల ఉద్యోగులు 10 ఏళ్ల పాటు నివసిస్తే లద్ధాఖ్ స్థానికత లభిస్తుందని చెప్పింది. అంతేకాకుండా లద్ధాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో మూడులో ఒక వంతు సీట్లు మహిళలకే కేటాయించనున్నట్లు స్పష్టం చేసింది. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. వీటితో పాటు లద్ధాఖ్ అధికారిక భాష రెగ్యులేషన్ 2025ను మంగళవారం ప్రకటించింది కేంద్రం. స్థానిక లద్ధాఖ్ భాషల పరిరక్షణే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని ప్రకారం ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, భోటీ, పుర్గీని అధికారిక భాషలుగా గుర్తించింది. ప్రభుత్వ కార్యక్రమాల కోసం ఇంగ్లీష్ భాషను ఉపయోగించుకోవచ్చని చెప్పింది. స్థానిక భాషల పరిరక్షణ కోసం విద్యాసంస్థల్లో వీటిని వాడేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. వీటితో పాటు మరిన్ని స్థానిక భాషలైన షినా (డార్డిక్), బ్రోక్స్కట్ (డార్డిక్), బాల్టీ, లద్ధాఖీని అభివృద్ధి చేయాలని చెప్పింది.

# ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయండి

న్యూఢిల్లీ, జూన్ 3 (ప్రభాత ఉదయం) ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేయాలని 16 విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. దిల్లీలోని కానిస్టిట్యూషన్‌క్లబ్‌లో సమావేశమైన విపక్ష పార్టీల నేతలు ప్రధానికి లేఖ రాయాలని నిర్ణయించారు. అనంతరం కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన-యూబీటీ ఎంపీల సంతకాలతో ప్రధానికి లేఖ రాశారు.కరుణానిధి జయంతి సందర్భంగా సమావేశానికి హాజరుకాలేకపోయిన డీఎంకే ఎంపీలు లేఖపై సంతకాలు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్, సీపీఎం, ఏయూఎంఎల్, ఆరెస్పీ, వీసీకే, కేరళ కాంగ్రెస్, ఎండీఎంకే, సీపీఐఎంల్ పార్టీ ఎంపీలు కూడా లేఖపై సంతకాలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేతల సమావేశానికి గైర్హాజరైంది. కానీ నేరుగా ప్రధాని మోదీకి లేఖ రాస్తామని తెలిపింది. పహల్గాం దాడిపై ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని లేఖలో ఎంపీలు డిమాండ్ చేశారు. ఇండి కూటమిలో భాగమైన ఎన్‌సీపీ ఈ సమావేశానికి దూరంగా ఉంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై వివరించేందుకు అఖిలపక్ష ఎంపీలు వివిధ దేశాలకు వెళ్లినందున వారు తిరిగి వచ్చిన తర్వాత జూన్‌లోనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని తృణమూల్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

# వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

మొదటి పేజీ తరువాయి...

సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

మొదటి పేజీ తరువాయి...

భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.




# రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణి

కేటిదొడ్డి,జూన్3(ప్రభాత ఉదయం) విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు అన్నారు. "గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం, లాభసాటి వ్యవసాయానికి సోపాణం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేటి దొడ్డి మండలం మైలగడ్డ గ్రామంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సాజిద్ రెహమాన్ ఆధ్వర్యంలో రైతులకు వరి ( ఆర్ఎన్ ఆర్ 15048) జొన్న (పివైపిఎస్ 2) విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా నాణ్యమైన విత్తనం పొందిన రైతులు తిరిగి ఆయా పంటలలో పండిన విత్తన పంటను ఆయా గ్రామాలలో తమతోటి రైతాంగానికి తక్కువ ధరకు అందజేయటం ద్వారా వచ్చే మూడేండ్లలో గ్రామంలోని రైతులందరికి నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతాంగం నకిలీ విత్తనాల మోసాల బారినుంచి రక్షించబడడమే కాకుండా నాణ్యమైన విత్తనం ద్వారా దిగుబడి అదనంగా పెరిగే అవకాశాలున్నాయన్నారు. దీంతో పాటు రైతు నికరాదాయం కూడా పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్ పాలెం శాస్త్ర వేత్త మాధురి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక , ప్రీతి, కిరణ్ కుమార్, మమత, భరత్ సింహ , లావణ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కవిత
# నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది

### రేవంత్ అన్న ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



100 కోట్ల లిక్కర్ స్కాం లో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఒక ప్రకటలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇస్తే నీకెందుకు అంత ఉలుకు, విచారణకి రమ్మంటే ఎందుకంత ఇంత గుబులు, వెళితే ఎక్కడ దొరికిపోతామో అని టెన్షన్ పట్టుకుందా ? తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు మీ డ్రామాలు, రాచరిక పోకడలు భరించారు మీకు గుణపాఠం చెప్పారు ఇకనైనా కవిత మీ డ్రామాలు బంద్ చేయాలి అని మళ్లి కొత్త డ్రామాలు తెరలేపొద్దని సత్యం శ్రీరంగం అన్నారు. కెసిఆర్ కు నోటీసులు ఇచ్చారని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తా అంటుంది, మీ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ధర్నా చౌక్ ఎత్తేసారు కదా, దేనికి ధర్నా చేస్తావు కొత్తగా అమరవీరులు గుర్తుకొస్తున్నారు, ధర్నా చౌక్ గుర్తు కోస్తున్నాయి అని అన్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ కుటుంబం, మీరు ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలంటే ఇప్పటి నుండి రోజు మార్చి రోజు చేయాల్సిందే ఇంకా నోటీసులు వస్తానే ఉంటాయి అంత అవినీతి చేసారన్నారు. అధికారం కోసంమే తెలంగాణ అమరవీరులను పావులుగా చేయొద్దు, కేసిఆర్ మేధస్సు రంగరించి ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ప్రాజెక్ట్ అయితే కట్టిన మూడేళ్లకే ఎందుకు కుంగింది చెప్పాలి, మిషన్ కాకతీయ, ధరణిలో, మిషన్ భగీరథ, ప్రాజెక్ట్ కట్టడాల్లో, లిక్కర్ స్కాం ఎన్ని కోట్లు దోచుకున్నారో చెప్పాలి, అంతే కానీ కొత్తగా ధర్నా డ్రామాలు చేయొద్దని అన్నారు. మీ అవినీతి విషయం ప్రజలందరికి తెలుసు. మీకు అమరవీరుల ఉసురు మీకు తగిలిందన్నారు. ఈ నెల జూన్ 5 తేదీన ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా స్వామ్య చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత ఒకప్పటి ప్రతిపక్ష నాయకుడు, మన ప్రియతమా నేత ఈనాటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పింది జరుగుతుంది. ఎంతటి అవనీతిపరుడైన సరే ఎక్కడ దాక్కున్నా సరే పిలిపించి న్యాయస్థానం ముందు నిలబెడుతన్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయినాసరే కమిషన్ ముందు, అమెరికా నుండి వస్తూ సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు హాజరుకాబోతున్నారు అని, కెసిఆర్ 5 తేదీన కాదు 11 తేదీన వస్తానని చెప్పారని అన్నారు. మీ నిజాయితీని నిరూపించుకోవడానికి మీకు ఒక మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు స్కాములో పాలు పంచుకున్న ఈటెల రాజేందర్, హరీష్ రావు మీ నిజాయితీ నిరూపించుకొనే అవకాశం దొరికిందన్నారు. అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అన్నారు. ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదో ఒక దగ్గర ముగింపు పలకాలి కొత్తగా రాష్ట్రం ఏర్పడితే ఇన్నిలక్షల కోట్ల అవినీతి జరిగి, ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్ట్రంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిగా ప్రభుత్వాధినేతగా వారిని చట్టం ముందు ఎవరైనా సమానులే చట్టం తనపని తాను చేసుకుపోతుంది అని మాజీ ముఖ్యమంత్రి అయిన, ఎంతటి ఆఫీసరులైన ఒక్కటే. ఈ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో శుభా పరిణామం అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు ముక్కలైన కారు పార్టీ కేటీఆర్, కవిత మధ్య కొట్లాట, తీర్చలేక తలపట్టుకున్న కేసీఆర్, భారత సమితి అందుకే ఫాంహౌస్కే పరిమితమైన దొర. ఇంటినే సక్కదిద్దనోడు రాష్ట్రాన్ని మళ్ళీ ఏలుతాడంట ! ఇప్పుడు వెనకడుగు వేస్తే ఇలాంటి అవకాశం రాకపోవచ్చని కవిత ఆలోచన గా కనిపిస్తుంది అని అన్నారు. వత్తిడులకు లొంగిపోతే భవిషత్ లో పార్టీ లో తనకు స్థానం ఉండదని కవిత భయం. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని, తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని, కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని, స్వార్థ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కవిత చేయని దందా, స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని, కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని, సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్, కవిత మీ బ్రతుకులు ఎలా ఉండేయి అని అన్నారు.



# వెబ్ సిరీస్ ముహూర్తం షాట్‌ను కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి,జూన్ 3 (ప్రభాత ఉదయం) కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్ లో చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న నూతన వెబ్ సిరీస్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో గల కనకదుర్గమ్మ టెంపుల్ లో తొలిరోజు షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముహూర్తం షాట్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, వెబ్ సిరీస్ షూటింగ్ ను ప్రారంభించి, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, సత్యనారాయణ, ప్రసాద్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, వెబ్ సిరీస్ యూనిట్ సభ్యులు హీరో పరమేష్, హీరోయిన్ వర్ణిక, కో డైరెక్టర్ మురళీకృష్ణ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు వదలాలి

బుద్వేల్, జూన్ 3(ప్రభాత ఉదయం): శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న రోడ్డును తెరిపిం చడానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ -1 అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో వివిధ బస్తీల కు చెందిన ప్రజలు కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి ని కలిశారు. మూడు సంవత్సరాల క్రితం శివరాంపల్లి రైల్వే స్టేషన్ మెయింటేయినెన్స్ పేరుతో నలబై సంవత్సరాలుగా ఉన్నటువంటి రోడ్డును మూసి వేశారని, పనులు పూర్తయిన తర్వాత దారిని యదావిధిగా తెరుస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఆ రోడ్డును తెరిపించాలని కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేశారు. బాబుల్ రెడ్డినగర్, కాటేదాన్, సాయిబాబానగర్, బృం దావన్ కాలనీ, ఆదర్శ కాలనీ, మోహన్ రెడ్డి నగర్. ప్రగతి కాలనీ పరిసర బస్తీల ప్రజలు రోడ్డు మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. శివరాంపల్లి రేల్వే స్టేషన్ వద్ద ఉన్న రోడ్డు ఆరాంఘర్ రైల్వే అండర్ పాస్ కన్నా ముందునుంచి వాడుతున్న రోడ్డు అని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్డును మూసి వేయకుండ అండర్ పాస్ అయిన శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద నిర్మాణం


కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న వివిధ బస్తీల ప్రజలు

చేయాలన్నారు. దానికి స్పందించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే సమస్యను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిం చడానికి చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట రమణ, పి.సంతు గౌడ్, రావుల భాస్కర్, బొమ్మరాజు నర్సింహ్మా, మదుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, కిషన్, కుర్మయ్య, శం కర్, చింటురెడ్డి, కిరణ్, శేఖర్, రమేశ్ యాదవ్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు ఇన్ని రోజులు గుర్తుకు రాలేదా?

బుద్వేల్, జూన్3(ప్రభాత ఉదయం) : శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద రహదారిని వదిలేలా చూడాలని కోరుతు మే 31వ తేదీన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు రైల్వే శాఖ అధికారులను కలసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందని మైలార్దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్ తెలిపారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడి చేశారు. మూడు సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని ప్రజా ప్రతనిధులు తాము అధికారులను కలసి విన్నవించుకున్నాక ఆ సమస్య గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఏదేమైనప్పటికి ప్రజల సమస్య తీరలన్నదే తమ ఉద్దేశ్యం అని గుర్తు చేశారు.



చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో ఇచ్చిన వినతి పత్రాన్ని చూపుతున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్

## నకిలీ పత్రాలతో మార్టిగ్రేజ్‌లో ఉన్న ప్లాట్లను రిలీజ్ చేయించుకున్న కేసులో ఒకరి అరెస్ట్

బుద్వేల్, జూన్3(ప్రభాత ఉదయం) : ఓ అపార్ట్మెంట్ లో మార్టిగ్రేజ్ లో ఉన్న రెండు ప్లాట్లను ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి రిలీజ్ చేసుకున్న కేసులో నిందితునిగా ఉన్న ఓ వ్యక్తిని సోమవారం రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలు ఈ విదం గా ఉన్నాయి....... పిల్లర్ నెంబర్ 171 ఉప్పర్ పల్లి వద్ద అస్కాన్ రెసిడెన్సీ లో రెండు ప్లాట్లు జీహెచ్ఎంసీ కి మార్టిగ్రేజ్ చేసి ఉండగా, వాటిని నకిలీ పత్రాలు పెట్టి స్థల యజమాని అయిన ఖాజా అజీముద్దీన్ తో పాటు అతని వారసులు రిలీజ్ చేసుకున్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ దక్షిణ మండలం కు చెందిన సిటీ ప్లానర్ కు అపార్ట్మెంట్ నివాసులు ఫిర్యాదు చేయగా ఆయన రాజేంద్రనగర్ పోలీసులకు నాలుగు నెలల క్రితం ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ముగ్గురిని అప్పట్లో అరెస్ట్ చేసిన పోలీసులు ఇతర దేశాలకు వెళ్లి నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ కు తిరిగి వచ్చిన ఖాజా అజీముద్దీన్(71) ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.



పాఠశాలకు విరాళం అందచేస్తున్న పూర్వ విద్యార్థులు

## అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత

బుద్వేల్, జూన్ 3(ప్రభాత ఉదయం) : అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. 2000-2001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి రూ.10వేల ను పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస సాగర్ కు అందజేశారు. మరో విద్యార్థి రూ. 11 వేల ను అందజేశారు. హరిదాసు అనే విద్యార్థి రూ.5వేలను విరాళంగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహకారం అందజేయడం సంతోషకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాద్యాయ లు శ్రీనివాస సాగర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రెడ్డి, బాలమణి, శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ మృతి



బుద్వేల్, జూన్ 3(ప్రభాత ఉదయం): వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు, కిస్మత్ పూర్ కు చెందిన వేముల వెంకటేష్(52) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ఇరవై సంవత్సరాలుగా వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డెర జాతికి సేవలందిస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లో వడ్డెర విద్యార్థి వసతి గృహం ఏర్పాటు కు ఆయన కృషి మరువలేనిది. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదర్ గూడ లో గల జాయ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం క్షీణించడం తో ఏ ఐ జీ ఆసుపత్రి లో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య,ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.

**పలువురి సంతాపం :**

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యంగా వడ్డెర జాతి సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన వేముల వెంకటేష్ మరణించడం బాధాకరమని ఆయన సన్నిహితులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ నాయి, వడ్డెర సంఘం నాయకులు మాగని కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ, బీ ఆర్ ఎస్ నాయకులు కె. రఘు గౌడ్ లు అన్నారు.




## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కేటిదొడ్డి తహసీల్దార్ హరికృష్ణ**

కేటిదొడ్డి,జూన్3(ప్రభాత ఉదయం) రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కేటిదొడ్డి తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. మంగళవారం కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామం లో భూభారతి రెవెన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మిస్సింగ్ సర్వే నంబర్ లు, డిజిటల్ సిగ్నేచర్, కొత్త పట్టదారు పాసు పుస్తకాలు రాలేదని , తదితర సమస్యలపై మొత్తం 20 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ.. పదిహేను రోజులపాటు గ్రామాల వారీగా నిర్వహించే ఈ సదస్సులు రైతులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం చూపేలా గ్రామాల వారీగా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ విభాగంలో ఇప్పటివరకు ఎదుర్కొంటున్న సమస్యలకు రైతులు స్పష్టంగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. కొత్త పాసు పుస్తకం రానివారు, పాసుపుస్తకం లో సర్వే నెంబర్లు, విస్తీర్ణం సంక్రమించిన విధానం, భూమి స్వభావం, పట్టాదారు పేరు తప్పుగా నమోదైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంటు పోతుందా.. ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి

బుద్వేల్, జూన్ 3(ప్రభాత ఉదయం): గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో సమస్యలుంటే 8712470104 నెంబర్ కు కాల్ చేయాలని గగన్ పహాడ్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు. గగన్ పహాడ్, సాతంరాయి, పాశంబండ, బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్, పద్మశాలిపురం, ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ, ఆప్కో కాలనీ, మధుర కాలనీలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సమస్యలు ఉంటే ఎఫ్ఎసీ ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470104 నెంబర్కు కాల్ చేయవచ్చన్నారు. ఈ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటు ందన్నారు.


రవీందర్


విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

## విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

బుద్వేల్, జూన్3(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పంపిణీ చేస్తున్న నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడానికి రైతులు బారులు తీరారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి, జొన్న, కంది, ఆముదం విత్తనాలను మంగళవారం నుంచి డబ్బులు తీసుకుని పంపిణీ చేస్తున్నారు. మొత్తం 10, 250 క్విం టాళ్ల విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉండగా మొదటి రోజైన మంగళవారం సగం విత నాలు అయిపోయాయని అధికారులు తెలిపారు.

**రాజేంద్రనగర్ లో బారులు తీరిన రైతులు :**

రాజేంద్రనగర్ వరి పరిశోధన స్థానం (ఏ ఆర్ ఐ) క్యాంపస్ లో విత్తనాలు కొనుగోలు చేయడానికి వచ్చిన రైతులతో క్యాంపస్ నిండిపోయింది. రాజేంద్రనగర్ విత్తన పరిశోధన కేంద్రం. కం పాసాగర్, తాండూర్, వరంగల్, మదిర తోర్నాల, జగిత్యాల లో విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు.


జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ కి వినతి పత్రం అందచేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి, ఎం కొమురయ్య

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రతిపాదనలతో మంజూరైన పనులు త్వరగా చేపట్టండి

బుద్వేల్, జూన్ (ప్రభాత ఉదయం): చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రతిపాధించి విడుదల చేసిన నిధులతో మంజూరైన పనులను రాజేంద్రనగర్ సర్కిల్ లో త్వరితగతిన చేపట్టేలా చూడాలని కోరుతు మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి, అతా పూర్ డివిజన్ కు సంబందించి మోంద్ర కొమురయ్య కోరారు. ఈ మేరకు రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మిని కలసి ప్రతిపాధిత పనులు జాబితాను అందజేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పనులను మంజూరు చేయించారన్నారు. ఆ పనులను ప్రారంభించా లన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ రేణుక తదితరులు ఉన్నారు.

## కెపిహెచ్బి డివిజన్‌లో ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలి

**కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**

కూకట్‌పల్లి,జూన్ 3 (ప్రభాత ఉదయం): ప్రజా అవసరాలను గుర్తించి కెపిహెచ్బి డివిజన్ లో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపిహెచ్బి డివిజన్లోని ప్రభుత్వాసుపత్రి నిర్మించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం గత మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా 36 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ఎకరా 17 గుంటల స్థలం లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆనాటి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన పని ఏంటంటే ఫౌండేషన్ రాయి బద్దలు కొట్టడం తప్ప కనీసం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించాలన్న జ్ఞానం




లేదని, అంతేకాకుండా 3వ ఫేస్ లో ఉన్నటువంటి రమ్య గ్రౌండ్ వద్ద సొంత నిధులతో తాను స్కూల్ నిర్మిస్తానన్నా ఒక్క అడుగు ముందుకు కదలనివ్వడం లేదని ఇప్పటికే కోటి రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ఆ స్థలం కూడా స్వాధీనం పరుచుకోకుండా తాత్సారం చేస్తున్నారని, కలెక్టర్ కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కూడా ముందుకు వెళ్లడం లేదని, అంటే ప్రజలకు ఉపయోగపడే పనులను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ పని అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని, అత్యధిక జనాభా ఉండే కెపిహెచ్బి డివిజన్లో ఆసుపత్రి లేక నిరుపేదలు చాలా అల్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆనాడు ప్రజలకు ఉపయోగపడే పనులు కోసం తహతహలాడే వారిని అందుకనే రమ్యా గ్రౌండు వద్ద స్కూల్ నిర్మించుకుని దానికి నందమూరి తారక రామారావు పేరు పెట్టేందుకు కూడా అప్పుడు కలెక్టర్ అనుమతి తీసుకున్నారని, ఈ వంద పడకల ఆసుపత్రి కూడా పూర్తయితే ప్రజలకు ఎంతో మేలు జరిగేదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆసుపత్రి నిర్మించి తీరాలని, లేనియెడల తమ నిరసన ఉధృతం చేస్తామని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.



పదవి విరమణ చేసిన తాసిల్దార్ భక్షి శ్రీకాంత్ రావు ను సన్మానిస్తున్న నాయకులు

## పదవి విరమణ చేసిన శ్రీకాంత్ రావును సన్మానించిన నాయకులు

కొత్తకోట, జూన్ 3(ప్రభాత ఉదయం) పదవి విరమణ చేసిన తాసిల్దార్ భక్షి శ్రీకాంత్ రావు ను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం బక్షి శ్రీకాంత్ రావు కు చెందిన నరిసింగాపురం లోని వ్యవసాయ క్షేత్రంలో ఆయనకు సన్మానించారు. బక్షి శ్రీకాంత్ రావణ సన్మానించిన వారిలో మండల సీనియర్ నాయకులు మూలముల భీమ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్

## అప్పరాల తిప్పడంపల్లి బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి

కొత్తకోట, జూన్ 3(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని అప్పరాల తిప్పడంపల్లి బ్రిడ్జిని పనులను త్వరగా పూర్తి చేయాలని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల అధ్యక్షులు బీచుపల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ,చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాములు యాదవ్, అప్పరాల దూళి ,మాజీ ఎంపిటిసి వీరేశం, లింగం, మొగులన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నూతన వరి రకాలతో అధిక దిగుబడులు: డాక్టర్ అమరపల్లి

కొత్తకోట, జూన్3(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతనంగా రూపొందించిన వరి రకాలలను రైతాంగం సాగు చేస్తే అధిక దిగుబడులు, నాణ్యత వచ్చి సాగు లాభదాయకంగా ఉంటుందని విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమరపల్లి గీత అన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనం అనే పేరుతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కొత్తకోట, మదనపురం మండలాల్లో రైతులకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా చెబుతూ... కూనరం రెండు అనే రకం వానకాలంలో 120 నుంచి 125 రోజుల్లో కోతకొస్తుందని, సన్న బియ్యం రకం, అలాగే ఎకరానికి 28 నుంచి 32 క్వింటాళ్ల దిగుబండిస్తుందని అన్నారు. ఈ రకంలో బియ్యం రికవరి 63% ఉందని, ఉల్లి కోడు బయోటైపు 1,3 మరియు 4 ను, ఆకు మీద వచ్చే అగ్గి తెగులను బాగా తట్టుకుంటుందన్నారు. మెడ విరుపు తెగులును కొంత వరకు తట్టుకుంటుంది. కంకి పూర్తిగా బయటకు విడుస్తుంది. పంట కోత సమయంలో గింజ రాలదు. గింజ నాణ్యత బాగా వుండి, వండిన అన్నం రుచిగా, విడివిడిగా ఉంటుంది. ఎకరానికి 20 కిలోల విత్తనాన్ని సేకరించుకొని తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలి. పొడి విత్తన శుద్ధి కొరకు ఒక కిలో విత్తనాన్ని 3 గ్రాముల కార్బండిజమ్ లేదా తడి విత్తన శుద్ధి కొరకు అయితే ఒక లీటరు నీటికి 1 గ్రాము కార్బండిజమ్ కలిపిన నీటిలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఆ తర్వాత 24 గంటలు మండె మండే కట్టి విత్తుకోవాలన్నారు.

ఒక ఎకరానికి సరిపడ నారుమడికి 5 కిలోల యూరియా (2.5 కిలోలు విత్తనాలు చల్లే ముందు, మరో 2.5 కిలోలు విత్తిన 12-14 రోజులకు) 2 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ , 6 కిలోల భాస్వరం ఎరువులను వేసుకోవాలి. యాసంగిలో భాస్వరం మోతాదును రెట్టింపు చేసుకోని వేసుకోవాలి.

నారు పీకే 7 రోజుల ముందు ఎకరానికి సరిపడే నారుమడికి 800 గ్రా॥ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను చల్లి ఆ మడిలోనే ఇంకెటట్లు చేసి మొగి పురుగును నిర్మూలించుకోవచ్చును. స్వల్ప కాలిక రకం కనుక నారు పెరుగుదలను బట్టి 25-28 రోజుల వయస్సు గల నారును వేరు వ్యవస్థ దెబ్బ తినకుండా తీసి ఒక దుబ్బుకు 2 నుండి 3 మొక్కలు దగ్గర దగ్గరగా చ॥మీ.కు 44 కుదుళ్ళు ఉండేలా పై పైన నాటుకోవాలి. ఒక వేళ ఎక్కువ రోజుల వయస్సు గల నారును నాటుకుంటే దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది అని డాక్టర్ గీత తెలిపారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూ భారతి చట్టమన్న ఎమ్మెల్యే నాగరాజు

### భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు

### ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు



భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకుమ్మెల్యే నాగరాజు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నార ని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విక్రమ్, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు, ఛైర్మన్ మార్నేని



వరంగల్ జూన్ 3, (ప్రభాత ఉదయం బ్యూరో): పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరనం కనిపిస్తుందని, సొంత ఇంటి కలఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అయ్యిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిన క్రమంలో నేడు టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు గార్లతో కలిసి 336 మంది లబ్ధిదారులకు ఐనవోలు మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు ఐనవోలు మండల నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 5 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాగరాజు చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా మండలం లోని రైతులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే విత్తనాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లేని ఇల్లు లేదు.పదేళ్లలో పరిపాలించిన పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు ఇప్పట్లో ఎన్నికలు లేవు కానీ మీ సంక్షేమంపై దృష్టి సారించాం గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల్లో ఉంటున్నా అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం,ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించింది. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఇందిరమ్మ కలలుగన్న ఆశయాలతో మన ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రుల సహకారంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు వెళుతున్నాము అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులకు, అధికారులకు ఎవరికి ఒక నయా పైసా కూడా ఇవ్వద్దని ఎవరైనా అడిగినా మీ దగ్గర్లో ఉన్న నాయకులకు, కానీ నా దృష్టికి తీసుకొస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండల పరిధిలో ఇల్లు లేని నిరుపేదలందరికీ తప్పనిసరిగా ఇల్లు కట్టించే బాధ్యత నాదని, ఎవరు అధైర్య పడద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ వికాస పథకాన్ని తీసుకొస్తున్నారు. అలాగే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసినదనీ , బలహీన వర్గాల ప్రజల కోసం ఆరోగ్యశ్రీ 10 లక్షలు రూపాయలు , ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసిలు ఇప్పించే పేదలకు అండగా ఉంటూ ఇచ్చిన 6 గ్యారెంటీలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న తరుణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న డబ్బుతో ఎన్నో సోషల్ మీడియా ఛానెల్ పెట్టీ అనునిత్యం దాడులు చేస్తూ విష ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు.ఐనవోలు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 336 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. నా గెలుపు లో భాగస్వాములైన నాయకులను కాపాడుకునే బాధ్యత నాదే మీరు నిత్యం మీరు ప్రజలతో మమేకమై రండి వాళ్ల కోసం పని చేయండి తప్పనిసరిగా మిమ్మల్ని గుర్తిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు అధికారులు,పార్టీ నాయకులు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పదవి విరమణ చేసిన జలమండలి ఉద్యోగులకు సన్మానం చేసిన యాజమాన్యం



పదవి విరమణ చేసిన జిఎం రమేష్ ను సన్మానిస్తున్న ఉద్యోగులు



పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిఎం సాయి రమణను సన్మానిస్తున్న ఉద్యోగులు

## జలమండలిలో పదవి విరమణ చేసిన అధికారులు, ఉద్యోగులకు సన్మానం

### జలమండలిలో 13 మంది ఉద్యోగులు పదవీ విరమణ

ఖైరతాబాద్, జూన్ 3(ప్రభాత ఉదయం) జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 13 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, మేనేజర్ సాయి కిరణ్, సంపత్,ఉద్యోగులు శ్రీనివాసచారి, సుధాకర్, భవాని ,మానస, మౌనిక, స్రవంతి, రాజేందర్, , విజయ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్

### ప్రమాదవశాత్తు మరణించిన హరి సింగ్ కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా అందజేత

కూకట్‌పల్లి,జూన్ 3 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్ కుటుంబానికి జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కావ్య మండపాక, ఆర్కే సాగర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసేనకుల కుటుంబాలకు భరోసాను కల్పిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యడమ రాజేష్, కొల్లా శంకర్, రవీందర్ చవాన్, ఇతర నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608